ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తిరుపతి
16
సోమవారం 2 ఏప్రిల్ 2018

# భవిష్యత్తుకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలి

## అగ్రశ్రీ పురస్కారాల ప్రదానోత్సవంలో వక్తలు

తిరుపతి(జీవకోన), ఏప్రిల్1: భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలని విద్యార్థులకు వక్తలు సూచించారు. చిత్తూరు జిల్లా శతాబ్ది పురస్కారాల ప్రదాన మహోత్సవాన్ని ఆదివారం బ్లిస్ హోటల్‌లో అగ్రశ్రీ (భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డి.సుబ్రహ్మణ్యం, ఎస్వీయూ వీసీ దామోదరం, మాజీ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు. అగ్రశ్రీ జిల్లా కన్వీనర్ డాక్టర్ సుందరరామ్ మాట్లాడుతూ ఏటా అగ్రశ్రీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు అవార్డులు, పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది చిత్తూరు జిల్లా శతాబ్ది పురస్కారాల ప్రదాన మహోత్సవం-2017 పేరిట డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, ఎస్వీయూ వీసీ దామోదరం, వైద్యులు పి.శివశంకర్, మహిళా పారిశ్రామివేత్త రత్నారెడ్డి, మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (మిట్స్) విద్యార్థుల బృందానికి పురస్కారాలు ప్రకటించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలు చేయాలని సూచించారు. అనంతరం అతిథులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అగ్రశ్రీ సావనీర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు మల్లేశ్వరరావు, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




సావనీర్‌ను విడుదల చేస్తున్న ఎస్వీయూ వీసీ దామోదరం, ఇంతియాజ్ అహ్మద్, సుందరరామ్, శివశంకర్ తదితరులు